మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-బిఆర్ఎస్ నాయకులు మామిళ్ల ఆంజనేయులు**

**మెదక్ మున్సిపాలిటీ, నవంబరు 28 (ప్రభాతవార్త):** ఈ నెల 29వ తేదీ శుక్రవారం (నేడు) మెదక్ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగే బిఆర్ఎస్ పార్టీ దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ పట్టణ బిఆర్ఎస్ నాయకులు మామిళ్ల ఆంజనేయులు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనివార్యమని అప్పటి ప్రభుత్వాలు కెసిఆర్ నిరాహార దీక్షను చూసి నివ్వెరపోయి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధింపజేసిన కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష పురస్కరించుకొని నేడు జరగబోయే దీక్షా దివస్ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు అందరూ హాజరు కావలసిందిగా కోరారు.

## మాలల సింహగర్జనను విజయవంతం చేద్దాం

**కోహెడ, నవంబరు 28, (ప్రభాతవార్త):** రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి మాల కులబంధువులు ఐక్యంగా ఉండాలని పాస్‌రేంజర్ల రాకేష్ అన్నారు. మండలంలోని శ్రీరాములపల్లి, బస్వాపూర్ గ్రామాలలో గురువారం మాల మహానాడు నాయకులతో నియోజకవర్గ కన్వీనర్ ఆరే కిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలలు ఎవరికి వ్యతిరేకం కాదని దళిత, గిరిజన,బహుజనుల పైన జరిగిన దాడులకు వ్యతిరేకంగా ముందుండి పోరాటం చేసిన చరిత్ర మాలలదని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ పునర్ పరిశీలన చేయాలన్నారు. డిసెంబరు 1న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన మాలల సింహగర్జన పెద్దయెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మజ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు**



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందిస్తున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు

**సిద్ధిపేట రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త:** సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సిఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. గెలుపొందిన ప్రతి జట్టుకు నిర్వాహకుల చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందిస్తున్నారు.

**క్రీడల్లో గెలుపోటములు సహజం:** పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు క్రీడల్లో గెలుపోటములు సహజమని సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్ (అత్తు) అన్నారు. సిద్ధిపేట మినీస్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో గురువారం విజయం సాధించిన చింతమడక జట్టుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నీలు ఎంతో దోహదపడుతాయన్నారు. టోర్నీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు విద్యతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్‌లో గెలుపుకోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెందిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గయాజొద్దీన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో ప్రారంభించిన సభ్యత్వాలు



టిడిపి సభ్యత్వాలను ప్రారంభిస్తున్న టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు

**జహీరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీలో సభ్యత్వాలు పొందితే 5 లక్షల ప్రమాద భీమా సౌకర్యం ఉందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. పట్టణంలో పార్టీ అసెంబ్లి బాధ్యులు టి.సురేష్ ఆధ్వర్యంలో గురూరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ సభ్యత్వాలు అందచేశారు. ఈ సందర్బంగా టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు మాట్లాడుతూ 5లక్షల ప్రమాద బీమాతో పాటు 10వేల రూపాయల ఆత్యవసర సాయం కింద వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి నాగరాజు, నాయకులు పెంటన్న, సంజీవ్, జమీర్, ఇమ్రాన్, సాయి, రాజు, మహిళా నాయకురాలు బసమ్మ తదితరులు పాల్గొన్నారు.


## గాంధీభవన్ సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి



గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, నవంబరు 28, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో గురువారం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ఎన్నికలను పురస్కరించుకుని పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్‌మున్షీ, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, ఆయా నియోజకవర్గాల శాసన సభ్యులు, డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయ నిర్మాణానికి స్థలం పరిశీలన



కార్యాలయ భవనాన్ని పరిశీలించిన మండల ఎంపిడిఓ ఆనంద్‌మేరీ

**చౌటకూరు, నవంబరు 28, ప్రభాతవార్త:** చౌటకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసింది. మండలానికి గెజిట్ విడుదల కావడంతో మండల పరిషత్ కార్యాలయ ఏర్పాటు అవసరం అయింది. కార్యాలయ ఏర్పాటుకు ఉమ్మడి పుల్‌కల్ మండల ఎంపిడిఓ ఆనంద్‌మేరీ కార్యాలయ భవనాన్ని గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్కల రమేష్, ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కైసర్, బిసి సెల్ అధ్యక్షులు కృష్ణ, నాయకులు గోవర్ధన్, పంతులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలకు అన్ని రకాల సౌకర్యాలు

## నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు : మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



గురుకుల పాఠశాలలో వంటను పరిశీలిస్తున్న మంత్రి, చిత్రంలో కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రభుత్వం గురుకులాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువుకోవాలని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కెసిఆర్‌నగర్‌లో డబుల్ బెడ్ రూంలోని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలను ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల అవరణలోని మైదానం, వంటగది. బాత్‌రూంలను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధం చేసిన అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యాబోధన, ఆహారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహిస్తున్నారా అని, విద్యార్థులకు హెల్త్ చెకప్ చేస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకులాల్లో డిఎంఅండ్‌హెచ్‌ఓ. డిఆర్‌డిఓ, డిపిఓ, పంచాయతీ కార్యదర్శిలతో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రతి 15 రోజుల కోమారు విజిట్ చేయాలని ఆదేశించారు. నాణ్యమైన ఆహారంలో ఏదైనా సమస్య ఉంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గురుకులాల మీద, విద్యార్థుల మీద రాజకీయాలు చేయొద్దన్నారు. ఎక్కడా ఫుడ్ పాయిజన్ అవకాశమే లేకుండా అన్ని రకాలుగా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచిందని ఫుడ్ మెనూ మార్చాలన్నారు. భవిష్యత్‌లో గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లిస్తామన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకరావాలన్నారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాస దీపికలో గణిత సాధన చేయాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



10వ తరగతి విద్యార్థులకు గణితంలో ప్రశ్నలు వేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట, నవంబరు 28, ప్రభాతవార్త:** ప్రతి నిత్యం విద్యార్థులు అభ్యాస సమయంలో గణిత సాధన చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. గురువారం మండల పరిధిలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాల, బాలికల వసతిగృహం, ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని పరిశీలించి మెనూకు సరిపడా గుడ్లు ఉన్నాయా లేవా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. గణితం, భౌతికశాస్త్రంలో విద్యార్థులకు పలుప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. 10వ తరగతి ఫలితాల్లో ప్రతివిద్యార్థి 10/10 జిపిఎ సాధించేందుకు క్రమశిక్షణతో విద్యను అందుకోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 1,80,463 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 250 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు నిర్వాహకులు ఎలాంటి ఇబ్బందు సృష్టించవద్దని హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోలు పూర్తి వివరాలతో రిజిస్టర్‌లలో సక్రమంగా నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తికాగానే అదేరోజు మిల్లులకు తరలించాలన్నారు. తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కాంటా పూర్తిచేసి, ఓపిఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, కొత్తపల్లి రైతు సహకార సంఘం చైర్మన్ రమేష్‌గుప్తా, సిఈఓ వెంకటేశ్వర్లు, కేంద్రనిర్వాహకులు పాల్గొన్నారు.

# సైన్స్‌ఫెయిర్‌లు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి

## -మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



సైన్స్ ఫెయిర్‌లో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సైన్స్ ఫెయిర్‌ల ద్వారా విద్యార్థులో చైతన్యాన్ని, ప్రతిభను, విజ్ఞానాన్ని పెంపొందించడానికి మరింత దోహదం చేస్తాయని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల డా॥అబ్దుల్ కలాం అజాద్ ప్రాంగణంలో 3 రోజుల పాటు నిర్వహించనున్న జిల్లాస్థాయి ఇన్‌స్పైర్(వైజ్ఞానిక ప్రదర్శన)ను గురువారం ఆయన ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంటకయ్య, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, డిఈవో శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించి విద్యార్థులు వివిధ రంగాలలో ప్రదర్శించిన ప్రదర్శనలను ఆయన తిలకించి విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత 3 యేండ్ల నుంచి రాష్ట్రంలో సిద్దిపేట సైన్స్ ఫెయిర్‌లో మొదటి స్థానంలో నిలుస్తూ వస్తుందన్నారు. పిల్లల్లోని నైపుణ్యాలు మరింత మెరుగుపర్చుకోవాలన్నారు. విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ సాంకేతిక అంశాలు తెలిసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల జ్ఞాన సంపద పిల్లలకు పంచాలన్నారు. క్రమశిక్షణ లేకపోతే భవిష్యత్ ఉండదన్నారు. పిల్లల్లో చైతన్యం వచ్చేలా ఉపాధ్యాయులు వ్యవహారించాలన్నారు. విద్యార్థులను తెలంగాణ భవిష్యత్ ఆస్తిగా తయారుచేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఢిల్లీలో కాలుష్యం వలన అక్కడి ప్రజలు ఆరోగ్యానికి ఇబ్బందులు వస్తుండడంతో పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేలా అనేక పాలసీలు తీసుకరావడం జరుగుతుందన్నారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించి అందరూ ఆరోగ్యంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రకృతి కాపాడడానికి అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవోలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కన్వీనర్స్, కో-కన్వీనర్స్, డిఎస్‌ఓ కల్లె శ్రీనివాస్, ఆస లక్ష్మణ్, నర్సయ్య, ఇంద్రసేనారెడ్డి, శశిధర్‌శర్మ, రఘువర్ధన్‌రెడ్డి, చంద్రభాను, సురేష్, ఎస్.కనకయ్య, పట్నం భూపాల్, రంగారావు, యాదగిరి, విజేయందర్ రెడ్డి, శశివర్ధన్, దేవరాజు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దరిపల్లి చంద్రం, పూజల హరికృష్ణ, అత్తు తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా 450 ప్రదర్శనలు వచ్చాయి.

## టిజిఎంఎస్ మండల కమిటీ ఏర్పాటు

**మునిపల్లి, నవంబరు 28, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన మునిపల్లిలో టిజిఎంఎస్‌లో నిర్వహించిన టిఎస్ యుటిఎఫ్ మహాసభలో మండల కార్యవర్గాన్ని నియమించారు. మండల అధ్యక్షురాలిగా వై నిరూపరాని, ప్రధాన కార్యదర్శిగా డి మునేష్, ఉపాధ్యక్షులుగా దుర్గయ్య, ప్రగతి, కోశాధికారిగా బి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి అనురాధ, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మురుగు కాల్వల నిర్మాణాన్ని పరిశీలించిన వైస్‌చైర్మన్

**నారాయణఖేడ్ టౌన్, నవంబరు 28, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పేట చాకలి గల్లి మూడవ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న మురుగు కాల్వల నిర్మాణం పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ గురువారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో కాల్వలను నిర్మించాలని బాధ్యులకు దారం శంకర్ సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు చాకలి రమేష్, అంజయ్య తదితరులు ఉన్నారు.

## దౌల్తాబాద్‌లో డిఎల్‌పిఓ విచారణ

**హత్నూర నవంబరు 28,ప్రభాతవార్త:** హత్నూరమండలం దౌల్తాబాద్ గ్రామపంచాయతీలో సంగారెడ్డి డిఎల్పిఓ అనిత గురువారం విచారణ చేపట్టారు. ఓటరు జాబితాలో అవకతవకలు జరిగాయని ప్రజావాణిలో ఫిర్యాదుచేయడంతో, ఫిర్యాదును పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. విచారణ నివేదికను జిల్లాకలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు.



దౌల్తాబాద్‌లో విచారణ జరుపుతున్న డిఎల్‌పిఓ

## రోడ్డుపై సంకటంగా మారిన ప్రయాణం



ఆటోలో బిడ్డను ప్రసవిస్తున్న తల్లి

**ఝరాసంగం, నవంబరు 28, ప్రభాతవార్త:** ఆ రోడ్డుపై ప్రయాణం సంకటంగా మారినా అధికారులు స్పందించకపోవడంతో నిత్యం ప్రజలు పాట్లు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. గురువారం గర్భిణీ స్త్రీ ప్రసవం కొరకు ఆసుపత్రికి ఆటోలో ప్రయాణిస్తుండగా రోడ్డు సక్రమంగా లేక సమయానికి ఆటో ఆసుపత్రికి చేరుకునే అవకాశం లేక ఆటోలోనే తల్లి బిడ్డకు జన్మనివ్వాల్సిన దుస్థితి నెలకొంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని పుర్వనాయక్ తండాకు చెందిన బానోత్ స్వప్నకు ఉదయం పురుటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆటోలో మండల కేంద్రమైన ఝరాసంగంలోని పిహెచ్‌సికి పయనమయ్యారు. తండా నుంచి మండల కేంద్రం వరకు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా ఉండటంతో సకాలంలో గర్భిణిని ఆటో డ్రైవర్ ఆసుపత్రికి చేర్చలేకపోయాడు. మార్గమధ్యలోనే గర్భిణీకి పురుటి నొప్పులు అధికం కావడంతో ఆటోలనే బిడ్డకు తల్లి జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ప్రభాతవార్త ఆసుపత్రి డాక్టర్ రమ్య దృష్టికి తీసుకుపోగా ఆటోలో తల్లి బిడ్డకు జన్మనిచ్చిన విషయం వాస్తవమే అని, ప్రస్తుతం తల్లీబిడ్డలు ఆసుపత్రిలోనే క్షేమంగా ఉన్నారని వివరణ ఇచ్చారు.

## జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

**మెదక్ మున్సిపాలిటీ, నవంబరు 28 ప్రభాతవార్త:** జనవిజ్ఞాన వేదిక మెదక్ జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్‌టెస్ట్ గురువారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్న కుమార్ చేతుల మీదగా జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్‌టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలపై చిన్నవిజ్ఞాన వేదికలు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తాయని తెలిపారు. శాస్త్రీయ ఆలోచనలు విద్యార్థిదశ నుంచి అలవరుచుకోవాలని తెలిపారు. విశిష్ఠ అతిథి రాష్ట్ర బాధ్యులు ఫారెస్ట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మమత మాట్లాడుతూ విద్యార్థిదశ నుంచే చెకుముకి లాగ స్పార్క్ అనే ఒక వెలుతురుతో విద్యార్థుల అడుగులు సైన్స్ వైపు వెళ్లాలని, విద్యార్థులు చిన్నప్పటినుంచి శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేస్తూ భారతదేశాన్ని ప్రపంచపటంలో మొదటి స్థానంలో నిలుపుతారని, మార్పు అనేది మన కుటుంబసభ్యుల నుంచే జరగాలని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఇలాంటి సభలు నిర్వహిస్తూ ఉంటుందని విజ్ఞాన వేదిక జిల్లా కమిటీని అభినందించారు. సభను ఉద్దేశించి జిల్లా అధికారి రాధాకృష్ణ మాట్లాడుతూ పాముకాటు వల్ల సమాజంలో కొంత మంది మంత్రంవేసే వారి దగ్గరకు వెళ్లి వారి అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని, పాము కాటుకు మంత్రాలు ఉండవని, జ్వరం వస్తే ఆసుపత్రులకు వెళ్లాలని, తాయెత్తు కట్టుకోవద్దని, బాణామతులు ఉండవని తెలియజేశారు. జిల్లా జెవివి అధ్యక్షులు మోహన్‌రావు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సమాజంలోని మూఢనమ్మకాలను తొలగించడానికి ఎంతో కృషి చేస్తుందని, మూఢనమ్మకాలను గుడ్డిగా నమ్మకుండా విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 16 మండలాల నుండి 25 మంది గైడ్ టీచర్లు, 130 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ సాధించిన వారు డిసెంబర్ 14,15,16వ తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీచేసిన డిప్యూటీ సిఇఓ





రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటి సిఇఓ స్వప్న

**హత్నూర నవంబరు 28, ప్రభాతవార్త:**

హత్నూరలోని కస్తూర్బపాఠశాలను గురువారం మండల ప్రత్యేక అధికారిణి, జడ్పి డిప్యూటి సిఇఓ స్వప్న తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను చేయడంతో పాటు, వంటలను, పరిసరాలను పరిశీలించారు. విధ్యార్థినులకు మెను ప్రకారం, నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పలుసూచనలు చేశారు. తనిఖీలో జడ్పి డిప్యూటి సిఇఓతో పాటు హత్నూర ఎంపిడిఓ శంకర్ ఉన్నారు.

## హైనా దాడిలో 8 గొర్రెల మృతి



హైనా దాడిలో మృతి చెందిన గొర్రెలు

**చిన్నకోడూరు, నవంబరు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాచాపూర్ గ్రామానికి చెందిన ఆసర్ల కొమురయ్య గొర్రెల మందపై గురువారం హైనా దాడి చేయడంతో 8 గొర్రెలు మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. దీంతో రూ.40 వేల ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏలేటీ రాజారెడ్డి, సుంచు ఎల్లయ్య, తేలకుమారస్వామి తదితరులు బాధితున్ని పరామర్శించి సంఘటన జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో బాలిక మృతి

**కొమురవెల్లి, నవంబరు 28, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నాగపురి గ్రామానికి చెందిన మజ్జిగ కావ్య(16) ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి మృతిచెందినట్లు ఎస్ఐ రాజు గురువారం తెలిపారు. కావ్య ఇంటిలో గల కులాయి నుంచి నీరు పట్టుటకు నీటి మోటార్ ఆన్‌చేసే క్రమంలో మోటార్‌కు ఉన్న వైరు తేలి ఉండడం గమనించకపోవడంతో వైర్ కావ్యకు తగిలి షాక్ రావడంతో మృతిచెందినట్లు తెలిపారు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్‌చైర్మన్



నర్సాపూర్‌లోని ఎంపిడివో పరిసరాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్ నవంబరు 28. ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ గురుస్వామి దుర్గప్ప గారి అశోక్‌గౌడ్ అధ్యర్యంలో గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం చుట్టు పరిసరాల ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు డిఆర్‌డిఎవో శ్రీనివాస్‌రావు, ఎంపిడివో మధులత లతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిఫల్ పారిశుధ్య సిబ్బంది ఎంపిడివో క్యాంపస్‌లోని ఉన్న వీధులన్ని శుభారంభం చేసి రోడ్లలోని చెత్తాచెదారాలను తొలగించి విధిగా పరిశుభ్రం చేశారు. ఈసందర్భంగా ఎప్పుడు ఈ పరిసరాల్లో పరిశుభ్రం చేయాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఎవో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు,ఎంపిడివో మధులత, మండల పరిషత్ అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్ సల్ల మురళి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్,వార్డు అధికారి రాములు పాల్గొనడం జరిగింది. అనంతరం పట్టణం లోని వివిధ వార్డులలో రోడ్ల మరమ్మత్తు పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపలన చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు మున్సిఫల్ మేనేజర్ మధుసూదన్,వర్క్ ఇన్స్పెక్టర్ భూపాల్, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది..

## మత్స్యకారుల అభివృద్ధికి పూర్తి ప్రోత్సాహం

**కాంగ్రెస్ నేత నీలం మధు మధురాజ్ సంఘం భవనం ప్రారంభం**

**పటాన్‌చెరు,నవంబరు 28,ప్రభాతవార్త:**జిన్నారం మండలం ఊట్ల గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన మత్స్యశాఖ సంఘం జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మత్స్యకారుల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో చేపల పెంపకానికి చేప పిల్లల పంపిణీ ప్రక్రియను ప్రారంభించిందని, మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్తీక మాసం సందర్భంగా శివ కేశవులని పూజిస్తూ ఏర్పాటు చేసిన వన భోజనాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వన భోజనాలు ఐక్యతను సూచించడంతో పాటు మనసుల మధ్య స్నేహభావం పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్,కాంగ్రెస్ నాయకులు ఎట్టయ్య, మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, గారెల మల్లేష్, మాణిక్యరావ్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేశ్,అశోక్,గణేష్,వీరేష్, పూజరి రాజు, సాయి,శ్రీశైలం,రఘు, మహిళలు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అవుసులోనిపల్లి గ్రామంలో కనువిప్పు కార్యక్రమం



కనువిప్పు కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న కళాబృందం సభ్యులు

**వర్గల్, నవంబరు 28 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం గౌరారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అవుసులోనిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి పోలీసు కళాబృందం కనువిప్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరారం ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రజలు అవసరానికి మించి సెల్‌ఫోన్‌లు వాడవద్దని అన్నారు. ఆన్‌లైన్‌లో నగదు బదిలీ చేసే విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే మూఢనమ్మకాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, మంత్రాలు తంత్రాలు, సామాజిక రుగ్మతల గురించి కళాబృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, భార్గవి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ జాతులకు రాజ్యాంగమే ముఖచిత్రం

**-రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బక్కి వెంకటయ్య

**గజ్వేల్, నవంబరు 28 (ప్రభాతవార్త):**ప్రపంచం మొత్తానికి భారతదేశం ఒక దిక్సూచిగా మారుతుంది అంటే దానికి ప్రధాన కారణం బాబా సాహెబ్ రచించిన భారత రాజ్యాంగమే అని, సర్వ జాతుల సమస్యలకు భారత రాజ్యాంగం ముఖచిత్రమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా గురువారం మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బక్కి వెంకటయ్య గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుల బాటలో నడవాలని, వారి ఆచరనేముఖ్యమని బాలబాలికలు తప్పనిసరిగా చదువుకోవాలన్నారు. తద్వారా కుటుంబానికి కాకుండా దేశానికి మేలు చేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర దళిత బహుజన శక్తి అధ్యక్షుడు దేవి రవీందర్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ జెడ్‌పిటిసిలు బొల్లారం ఎల్లయ్య, పంగ మల్లేశం, దళిత సంఘాల నాయకులు పొట్ట యాదగిరి, చిప్పల యాదగిరి, శివకుమార్, బండారు దేవేందర్, ఎస్.యాదగిరి, గాలెంక శ్రీనివాస్, పాములపర్తి స్వామి, కప్ప భాస్కర్, బిఆర్‌ఎస్ నాయకులు బెండ మధు, నూనె కుమార్‌యాదవ్, నర్సింహారెడ్డి, రాంచంద్రం, నవాజ్‌మీరా, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు

**పూలే విగ్రహాల వద్ద నివాళులు అర్పించిన పలువురు నేతలు**



మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 28, ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలను రామాయంపేట మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహదాతలు పోచమ్మల అశ్విని-శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంక్షేమ నాయకులతో పాటు అన్ని సబ్బండవర్గాల నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిబాపూలే అణగారిన సమాజ అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. స్త్రీలు నిరక్షరాస్యులుగా మారితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని స్త్రీల కొరకు సంస్కరణలను తయారు చేసి తన భార్యను కూడా చదివించి ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన మహనీయుడు అన్నారు. ఆయన సమాజం కోసం దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల వారి హక్కుల కోసం పోరాడిన నాయకుడని వారు అన్నారు.

నేటి యువతరం సమాజంలో ఆయన నడిచిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నాడుచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పంజా విజయ్‌కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు దమ్మయ్యగారి భానుచందర్, నాయకులు శంకర్‌గౌడ్, నరేందర్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, కుమార్ సాగర్, ఎనిశెట్టి అశోక్, సుంకోజు దామోదర్ చారి, చింతల స్వామి, పడాల శివప్రసాద్‌రావు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, దండు శివశంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారాం, పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దెల సత్యనారాయణతో పాటుపలువురు పాల్గొన్నారు.

# దీక్షా దీవస్‌ని విజయవంతం చేయండి : ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్ నవంబరు28. ప్రభాతవార్త :** మెదక్ జిల్లా కేంద్రం లో ఈ నెల 29న జరిగే దీక్షా దీవస్ కార్యక్రమాన్ని నిర్వమిస్తున్నందున ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యమ నాయకులు ,యువకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునితారెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం నర్సాపూర్‌పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న అమర నిరాహార దీక్ష ప్రారంభించిన రోజని అన్నారు .ఆయన చేసిన దీక్షను మరొక్క సారి యాది చేసుకుంటూ రాష్ట్ర బీ ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో దీక్షా దీవస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.తెలంగాణాలో స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్ర పుటల్లో నిలిచిపోయే శుభదినమని అన్నారు ,ఈ సందర్బంగా ఈ దీక్షా దివస్ యొక్క విధి విధానాల పై కార్య కర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ మేరకు ఈ దీఓఆ దివస్ కార్యక్రమానికి బిఆర్‌ఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి దీక్షా దీవస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిఫల్ ఉపాధ్యక్షులు నయీమొద్దీన్,బీఆర్‌ఎస్ సీనియర్



నర్సాపూర్‌పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

నాయకులు షేక్ హుస్సేన్,సూరారం నర్సింలు,చిరువెళ్ళ ప్రసాద్,తాజా మాజీ సర్పంచ్ లు సేనాదిపతి,రవికుమార్ ,వెంకటేష్‌గౌడ్ ,కురుమ శ్రీశైలం, సామ్యానాయక్, ఉమ్లా నాయక్,గుంజరి ప్రవీణ్ కుమార్, జీవన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, తొంట వినయ్, సద్దాం, మాణయ్య, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు యువ నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లోగా కార్మికుల జీతాలు పెంచాలి

**-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**



ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సిఐటియు జండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

**జహీరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు తక్షణమే అసెంబ్లి సమావేశాల్లోగి పెంచాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు పెంచకుంటే సమ్మె చేయాల్సి వస్తుందని భూపాల్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు జెండాను భూపాల్ ఆవిష్కరించి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్బంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను పూర్తిగా విస్మరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26వేల రూపాయలను ఇవ్వాలని, పిఎ్, ఈఎస్‌ఐని సక్రమమైన పద్దతిలో జయచేయాలని సూచించారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి వారిని వెంటనే పర్మనెంట్ చేయాలని హితువు పలికారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ మహిపాల్, ప్రధాన కార్యదర్శి ఎలీషా, నాయకులు పవన్, ముస్తాఫా, అఖిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్యలో డ్రగ్స్ నివారణపై అవగాహన



డగ్స్ నివారణ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

**జహీరాబాద్, నవంబరు 28,** ప్రభాతవార్త: పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1,2,3,4,5 ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై జరిగిన అవగాహన సదస్సుకు ఎసై శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి యువత, యవకుడలు డ్రగ్స్ బారిన పడకుండా తమ ఆరోగ్యాలు పదిలంగా ఉండేలా తమ వంతు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం యువతపై ఉందని గుర్తు చేశారు. డ్రగ్స్ అమ్మినా, వినియోగించినా టోల్ ఫ్రీ నంబరు 1908కి, కంట్రోల్ రూరం 8712671111కు కాల్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని, ప్రజలుదూరంగా ఉండేలా చైతన్యం కల్పిస్తామని విద్యార్థులచే ఎస్ఐ ప్రతిష్ట చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్, ప్రోగ్రాం అధికారులు బి దత్తు, నికిత, అధ్యాపకులు నర్సింలు, రమేష్, దీపిక, నవీన, ఇర్షద్ సుల్తాఆ, సల్మా, శ్వేత, లావణ్య, శిరీష, కరుణ, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

## దీక్షాదివస్‌ను జయవంతం చేయాలి



దీక్షదివస్‌ను జయవంతం చేయాలని సూచిస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**కంది,నవంబరు 28, ప్రభాతవార్త:**ఈ నెల 29న జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం కందిలోని జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయలో దీక్ష దివస్‌పై పార్టీ ఎమ్మెల్యేలు,నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో 29న భారీ కేసిఆర్ దీక్ష దివస్ కటౌట్‌లను ఏర్పాటు చేసి కంది చౌరస్తా వద్ద బిఆర్‌ఎస్ పార్టీ బౌడింగ్‌లను ఏర్పాటు చేసి గులాబీ మయంగా మార్చాలన్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని 5 నియోజకవర్గాల శాసన సభ్యులు , మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు పాల్గొలని సూచించారు. ఉదయం 9.30 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని ఐబి వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపంవద్ద పూలు వేసి నివాళులు అర్పించి 10 గంటలకు కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తామన్నారు. 10.30 గంటలకు కంది బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యలయంలో పార్టీ జండాను ఆవిష్కరించి తెలంగణ తల్లి విగ్రహానికి పలు వేసి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి 11 గంటలకు దీక్ష దివస్ కార్యక్రమాన్ని ప్రారంభం అవుతుందని, బాధ్యులు పెద్దసంఖ్యలో పాల్గొనాలి చింతా ప్రభాకర్ సూచించారు.

## కస్తూర్బాగాంధీ పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్



కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్

**ఝరాసంగం, నవంబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు గురువారం తహసీల్దార్ తిరుమలరావు తనిఖీ నిర్వహించారు.పాఠశాల పరిసరాలను, తరగతి, వంట గదులను, మరుగుదొడ్లను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. వసతి గృహంలో మంచినీరు, విద్యుత్ సమస్యలు ఉన్నాయని విద్యార్థులు, ప్రిన్సిపల్‌లు తహసీల్దార్ దృష్టికి తేగా సమస్య పరిష్కారిని చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ భరోసా కల్పించారు. వాతావరణం అనుకూలంగా లేదని, అందుకు విద్యార్థులు జాగ్రత్తలు పాటిస్తూ విద్యను అందుకోవాలని సూచించారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపిడిఓ



**చిన్నశంకరంపేట,నవంబరు28,ప్రభాతవార్త :** అంబాజీపేట, చిన్నశంకరం పేట, కుర్మపల్లిలోని పాఠశాలల వంట గదులను ఎంపీడీవో దామోదర్ పరిశీలించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహించాలి



అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్ మన్నన్

**చిన్నశంకరంపేట,నవంబరు 28,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిచాలని తహసీల్ధార్ మన్నన్ సూచించారు. గురువారం నాడు మండల పరిధి రామాయపల్లి,శాలిపేటలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యతను పాటించాలన్నారు. అలాగే

## కస్తూర్భా గాంధీ విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**చిన్నశంకరంపేట,నవంబరు28,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణం లోని కస్తూర్భా గాంధీ విద్యార్థులకు మండల వైద్య అధికారిణి సాయిసింధూ ఆధ్వర్యంలో గురువారం నాడు వైద్యపరీక్షలు నిర్వహించారు. పాఠశాలలోని 155 మంది విద్యార్థులకు వైద్య పరీక్షల నిర్వహించి మందులను అందించారు. 5గురు విద్యార్థులు రక్త హీనతతో బాధపడుతున్నారని, 8 మంది విద్యార్థినిలు చర్మ సమస్య వ్యాదితో బాదపడుతున్న వారిని పరీక్షించి మందులను అందించినట్లు తెలిపారు. కేవలం ఒక విద్యార్థికి మాత్రమే జ్వరం వచ్చిందని, మాత్రలతో నయం అవుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గీత,వైద్యులు హరీషా, సీహెచ్‌వో యాదగిరిరావు, పర్యవేక్షకురాలు బుజి, హెచ్‌ఎం గీతా, వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

## పరిశ్రమలో అగ్ని ప్రమాదం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

**పటాన్‌చెరు,నవంబరు 28,ప్రభాతవార్త:** జిన్నారం మండలం పరిధిలోని ఖాజీపల్లి పారిశ్రామిక వాడలోని అరోర్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో తెల్లవారుజామున నాలుగున్నర గంటల సమయంలో కార్మికులు రియాక్టర్ వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో రసాయనాల మధ్య ఒత్తిడి ఎక్కువై ఒక్కసారిగా మంటలు వెలువడ్డాయి. అప్రమత్తమైన పరిశ్రమ యాజమాన్యం మంటలను ఆర్పేలా చర్యలు చేపట్టారు. పటాన్ చెరు, జీడిమెట్ల, నర్సాపూర్ ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజన్లు వచ్చి రెండు గంటల పాటు శ్రమించిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణహాని జరగలేదని, భారీగా ఆస్తి జరిగిందని పరిశ్రమ యాజమాన్యం, పోలీసులు తెలిపారు. బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి ఘటన స్థలాన్ని సందర్శించారు. అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగలేదని, మంటలు సకాలంలో పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చాయని సీఐ తెలిపారు.

## సౌత్ జోన్ పోటీలకు గీతం కబడ్డీ జట్టు



సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన గీతం కబడ్డీ జట్టు

**పటాన్‌చెరు,నవంబరు 28,ప్రభాతవార్త:** అంతర్ విశ్వవిద్యాలయ కబడ్డీ మహిళా ఛాంపియన్ షిప్ 202425కు పోటీ ప్రతిష్టాత్మకమైన దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ కబడ్డీ మహిళా ఛాంపియన్ షిప్ 2024 25లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బాలికల జట్టు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ఛాంపియన్ షిప్ తమిళనాడులోని కరైకుడిలోని అలగప్ప విశ్వవిద్యాలయంలో నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ పోటీలను భారతీయ విశ్వవిద్యాలయాల అసోసియేషన్, అలగప్ప విశ్వవిద్యాలయంలోని ఫిజికల్ ఎద్యుకేషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలియజేశారు.గీతం కబడ్డీ జట్టు విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరులో ఉన్న మూడు ప్రాంగణాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన అథ్లెట్ల యొక్క శక్తివంతమైన సమష్టి శక్తిగా డాక్టర్ నారాయణరావు అభివర్ణించారు. కఠినమైన ఎంపిక ప్రక్రియను అనుసరించి, జట్టు సభ్యులు తమ నైపుణ్యాలను, పోటీతత్వాన్ని ప్రాంతీయ వేదికపై ప్రదర్శించడానికి ఎంపిక చేశామన్నారు. విద్యార్థులలో క్రీడలు, శారీరక ధారుఢ్యాన్ని ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతకు ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.టోర్నమెంటు కోసం సన్నాహకంగా, గీతం ఉన్నతాధికారులు, స్పోర్ట్స్ డైరెక్టర్ తదితరులు జట్టు సభ్యులకు తమ హృదయ పూర్వక మద్దతు, ప్రోత్సాహాన్ని అందించడమే గాక జట్టు సామర్థ్యాలపై విశ్వాసం వ్యక్తం చేసినట్టు తెలిపారు. గీతం జట్టు విజయవంతమైన ఫలితంగా తిరిగి రావాలని వారంతా ఆకాంక్షించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చేర్యాలలో బిజెపి ఆధ్వర్యంలో పోరు దీక్ష

బిజెపి సిద్ధిపేట జిల్లా ఉపాధ్యాక్షులు బూరుగు సురేష్‌గౌడ్




మాట్లాడుతున్న బూరుగు సురేష్‌గౌడ్

**చేర్యాల,నవంబరు 28,ప్రభాతవార్త:** చేర్యాల,మద్దూరు, కొమురవెల్లి, దూళ్మిట్ట మండలాలను కలుపుకుని చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని బీజేపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం చేర్యాల పట్టణంలోని అంగడి బజార్‌లో పోరు దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనగామాలో సిఎం వాగ్దానాలు ఇచ్చాడన్నారు.ఇప్పుడు అధికార పార్టీలో ఉన్నా నాయకులే జేఏసి పేరు పెట్టి కొత్తవింతలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి కాంగ్రేస్ పార్టీ గద్దెనెక్కిందన్నారు.ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో ప్రజల చేతులో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఇప్పటికైన అధికార పార్టీలో ఉన్న నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వెంటనే రెవెన్యూ డివిజన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదిర్శి తోకల ఉమారాణి,దండ్యాల లక్ష్మారెడ్డి,పోతుగంటి రామదాసు,మన్య సత్య వర్ధన్, కాశెట్టి పాండు,నాగరాజు,వడ్డకొండ సంజీవులు,కొట్టె చంద్రమౌళి ఉన్నారు.

## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ళ నరేష్

**చేర్యాల,నవంబరు 28,**ప్రభాతవార్త విద్యార్థిఉద్యమాల వేగుచుక్క



సమావేశంలోపాల్గొన్న విద్యార్థులు,ఎఐఎస్ఎఫ్ నాయకులు

ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ళ నరేష్ అన్నారు.గురువారం ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని గౌతమి ఒకేషనల్ జూనియల్ కళాశాలలో నిర్వహించినూతనమండల కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం నరేష్‌మాట్లాడుతూభారతదేశంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించడంలోముందుదని,దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మొట్టమెదటి విద్యార్థి సంఘం ఐఏ ఎస్ఎఫ్ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు విద్యారంగాన్ని గాలికి వదిలేయడంవల్ల అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, ఇప్పటికైన విద్యా రంగ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఉద్యమంతప్పదని హెచ్చరించారు. సమావేశంలోఆకులశిరీష,ఎస్కేయాసిన్,ఎద్దుకార్తీక్, ఇప్ప కాయల మౌనిక,పుల్లని అఖిల,కొడకండ్ల అనూష,మహమ్మద్ నుమన్, స్వర్గం ప్రణయ్ సాయి, పూజ,వైష్ణవి,గిరుకా అభినవ్, ప్రణయ్, మమత, అవినాష్ పాల్గొన్నారు.

## వన మహోత్సవం నాటికి మొక్కలు సిద్ధం చేయాలి

ఎంపిడిఓ రామ్మోహన్



నర్స రీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ రామ్మోహన్

**దూళ్మిట్ట,నవంబరు 28,ప్రభాతవార్త :** వన మహోత్స వం నాటికి మొక్కలు సిద్ధమయ్యేలా చూడాలని ఎంపిడిఓ రామ్మోహన్ అన్నారు.గురువారం దూళ్మిట్ట మండలకేంద్రంతో పాటు తోర్నాల,బెక్కల్ గ్రామాలలోని నర్సరీలను ఎంపిడీవో పరిశీలించి నూతన సంవత్స రంలో నర్స రీల ఏర్పాటుకు అన్నిగ్రామాలలో బ్యాగ్‌ఫిల్లింగ్ చేసి సిద్ధంగా ఉంచాలని ఆ తర్వాత విత్తనాలు వేసివచ్చే వనమహోత్స వం నాటికి మొక్కలు సిద్ధంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం తోర్నాల గ్రామానికి చెందిన రాంచంద్రం భూమిలో ఆయిల్ ఫామ్‌తోట, ఉలవ,బొబ్బర ఇతర పంటలను పరిశీలించి రైతును అభినందించారు. ఆయనతో కార్యదర్శులు సిద్ధేశ్వర్,మహేందర్,శ్రీనివాస్,దేవేందర్,టిఏలు,ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

## నూతన ఎస్ఐ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఎస్సైని సన్మానం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్

**శివ్వంపేట, నవంబరు 28 ప్రభాత వార్త :** శివ్వంపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మధుకర్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోమండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ ఎస్సై ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్, మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్, నాయకులు హనుమంత్ రెడ్డి, నర్సిం లు, గేమ్సిం గ్, గన్యా, శివరామ గౌడ్,శ్రీశైలం, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ములుగు, నవంబరు 28 (ప్రభాతవార్త):**ములుగు మండలం బండ మైలారం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, పరిశ్రమలకు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడిఈ జి.శ్రీనివాస్ తెలిపారు. 33 కెవి లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### ఆల్ ఇండియా ఎస్సి,ఎస్టి,మైనారిటీ సంక్షేమ సంఘం

**అక్కన్నపేట,నవంబరు28,ప్రభాతవార్త:**ఆల్ ఇండియా ఎస్సి, ఎస్టి, మైనారిటీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా అక్కన్నపేట మండలం మోత్కులపల్లి పెద్దతండా గ్రామానికి చెందిన గుగులోతు రాంబాబునాయక్‌ను నియమిస్తూ సంఘం శాశ్వత రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయభాస్కర్ గురువారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో రాంబాబునాయక్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే,కొమురం భీంల ఆశయసాధనల కోసం కృషి చేయాలని పెర్కొన్నారు.ఈ సందర్బంగా రాంబాబునాయక్ మాటాడుతూ తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాద్యతలను సక్రమంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.తన నియామకానికి సహకరించిన జిల్లా,రాష్ట్ర స్థాయి నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, నవంబరు 28,ప్రభాతవార్త :** సిద్ధిపేట జిల్లా 3వ మహాసభలు డిసెంబరు 1,2వ తేదీలలో గజ్వేల్ పట్టణలో జరుగుతాయని సభలకు ప్రజలు,పార్టీ శ్రేణులు, కార్మికులు,రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ మండల కార్యదర్శి తాడూరు రవీందర్‌తో కలిసి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాలలో కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. డిసెంబరు 1న జరిగే బహిరంగ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు చుక్కా రాములు హాజరవుతారని తెలిపారు. బహిరంగసభను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు నక్కల యాదవరెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి, బోడిగం వరలక్ష్మీ,పాచికంటి బాలరాజు,పబ్బోజు దుర్గయ్య,బోడిగం రాంరెడ్డి, శ్రీనివాస్, నక్కల లక్ష్మీ, బూరుగు సత్తయ్య పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా గజ్వేల్ న్యూ బస్టాండ్

-బస్టాండ్ నిర్మాణంతో నిధులు వృధా అంటున్న స్థానికులు



గజ్వేల్‌లో నిరుపయోగంగా ఉన్న నూతన బస్టాండ్

**గజ్వేల్, నవంబరు 28 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో తూప్రాన్ రోడ్డులో గత ప్రభుత్వం అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన గజ్వేల్ బస్టాండ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆగ మేఘాలమీద బస్టాండ్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి బస్టాండ్ వినియోగంలోకి తీసుకురాకపోవడంతో రాత్రిఅయితే చాలు మద్యం ప్రియులకు, అసాంఘిక కార్యకలాపాలకు బస్టాండ్ షెల్టర్‌గా మారింది. బస్టాండ్‌లో బస్సు లరాకపోకలు కొనసాగించకపోవడంతో ప్రారంభించి సంవత్సరం గడవక ముందే శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండ్ వద్ద ఎలాంటి కాంపౌండ్ వాల్, కాపలా లేకపోవడంతో మద్యం ప్రియులు ఇష్టంవచ్చినట్లు తాగి అక్కడే మద్యం బాటిళ్ల పడవేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మోడల్ బస్టాండ్ వినియోగంలోకి రాకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కోట్ల రూపాయల నిధులు వెచ్చించి సకల హంగులతో అధునాతన బస్టాండ్ నిర్మిస్తే పట్టణ వాసులకు సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ప్రయాణీకులు అక్కడికి వెళ్ళాలంటే జంకుతున్నారు. అంతేకాకుండా ఆర్టీసీ యాజమాన్యం సైతం బస్టాండ్ తమ ఆధీనంలోకి తీసుకొని బస్సు లను ఆపే ప్రయత్నం చేస్తే బస్టాండ్ కళకళలాడే అవకాశాలు ఉంటాయని పలువురు కోరుతున్నారు. గజ్వేల్ పట్టణ వాసులు గతంలో ఆర్టీఏ కార్యాలయం వద్ద బస్టాండ్ నిర్మిస్తే బాగుంటుందని పలువురు చెప్పినప్పటికీ అధికారులు వినకుండా పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో బస్టాండ్ నిర్మించడం వల్ల ప్రయాణీకులు అక్కడికి వెళ్ళడంలేదు. గజ్వేల్ నడిబొడ్డున నిర్మించాల్సి న బస్టాండ్ కొందరు పాలకుల నిర్లక్ష్యంతో పట్టణానికి, ప్రయాణీకులకు అందుబాటులో లేకుండా బస్టాండ్ నిర్మించారు. బస్టాండ్‌లో చాలా వరకు పనులు మిగిలిపోయి ఉన్నాయని, ఏదిఏమైనా నూతన బస్టాండ్ నిర్మాణంతో నిధులు వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

## మాలల సింహగర్జనకు పెద్ద ఎత్తున తరలి రావాలి

ప్రజా గాయకుడు,మాల మహానాడు రాష్ట్ర నాయకులు రేంజర్ల రాజేష్



మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు రేంజర్ల రాజేష్

**కోహెడ,నవంబరు28,ప్రభాతవార్త :** ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో డిసెంబరు 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహ గర్జన సభకు హుస్నాబాద్ నియోజకవర్గం నుండి మాలలు,మాల ఉపకులాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రజా గాయకుడు,మాల మహానాడు రాష్ట్ర నాయకులు రేంజర్ల రాజేష్ పిలుపునిచ్చారు.గురువారం రోజున మండలంలోని శ్రీరాముపల్లి జాతీయ మాలమహానాడు నియోజకవర్గ కన్వినర్ ఆరే కిషోర్‌ను భేటీ అయ్యారు.ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ విషయంలో దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్‌పరిశీలించాలని డిమాండ్ చేశారు.మాలలు ఎవరికీ వ్యతిరేకం కాదని,దళిత,గిరిజన బహుజనులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర మాలలదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు,రాష్ట్ర బాద్యులు మఠారి మణిదీప్,నాయకులు తలారి నర్సయ్య,జాలశ్రీనివాస్,ఎల్లయ్య, తిరుపతి, రాజమౌళి, సాగర్, శ్రీనివాస్‌తో పాటు ఉన్నారు.

## కాల్వల నిర్మాణానికి రైతులు సహకరించాలి



అక్కన్న పేటలో మాట్లాడుతున్న ఆర్డీవో రాంమూర్తి

హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తి

**అక్కన్నపేట,నవంబరు28,ప్రభాతవార్త :** గౌరవెల్లి ప్రాజెక్టు నుండి నీటిని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు నిర్మాణం చేసే కాల్వల నిర్మాణానికి రైతులు సహకరించాలని ఆర్డీవో రాంమూర్తి కోరారు.గురువారం రోజున మండలంలోని రేగొండ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్బంగా వస్తున్న కాల్వల పట్ల రైతులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరెడ్డి,గిర్దావర్ యాదగిరితో పాటు ఆయా శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యమాల్లో కేసీఆర్ ఆదరించిన బాలిక నేడు ఇండియన్ ఫైలట్‌గా ఎంపిక



ఫైలేట్‌గా ఎంపికైనా సంయనను అభినందించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**కౌడిపల్లి, నవంబరు 28, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కేంద్రానికి చెందిన ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగి తంగడి ఓం ప్రకాశ్ ముద్దుల రెండవ బిడ్డ తంగడి సంజన నాడు అనగా 2002లో తెలంగాణ ఉద్యమాల్లో నేనే సైతం అంటూ తన తల్లిదండ్రులతోపాటు పాల్గొన్న విషయాలు తెలుసుకున్న మాజీ సిఎం కేసిఆర్ ఆ బాలికను ఆదరించి, ఉద్యమాల్లో తీసుకెళ్లిగా నేడు ఇండియన్ కమర్షియల్ ఫైలేట్‌గా 10 ఎళ్ల పాటు లైసెన్స్ పొందడం పట్ల గ్రామస్థులు గురువారం నాడు హర్షం వ్యక్తం చేశారు. తంగడి సంజన చిన్న తనంలోనే కేసిఆర్‌ను తాతగా భావించి ఎక్కడ కేసిఆర్ ఉద్యమాల దీక్షలు చేస్తే అక్కడ తనతోపాటే ఉండేదని సంజన తండ్రి ఓం ప్రకాశ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత సంజన తిరిగి మాజీ సిఎం కేసిఆర్‌ను కలిసి తాను ఫైలేట్‌గా ఉన్నత చదువులు చదవడానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించాలని ఆర్థించిన వెంటనే కేసిఆర్ ఆర్థిక సహాయం అందించినట్లు ఓం ప్రకాశ్ తెలిపారు. కేసిఆర్ ప్రయత్నం, సంజన సంకల్పం, తల్లిదండ్రుల చిరకాల ఆకాంక్షను నేరవేర్చి, నేడు ఇండియన్ కమర్షియల్ ఫైలేట్‌గా 2034 సంవత్సరం వరకు ఇండియన్ గవర్నమెంట్ ద్వారా లౌసెన్స్ పొందడం చాల ఆనందరంగా ఉందని సంజన తల్లిదండ్రులు తెలిపారు. సంజన ఇండియన్ కమిర్షియల్ ఫైలేట్‌గా కౌడిపల్లి గ్రామం నుండి ఎంపికై తొటి బాలికలకు స్పూర్తిగా నిల్చి ందని మాజీ నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుమలు మదన్‌రెడ్డి తెలిపారు. సంజనకు విద్యబుద్ధులు నెర్పిన ఉపాధ్యాయులు, తొటి మిత్రులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## చెకుముకి పోటీలలో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన రామాయంపేట విద్యార్థులు

**రామాయంపేటమున్సిపాలిటీ, నవంబర్ 28, ప్రభాతవార్త ః**జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో రామాయంపేట పట్టణానికి చెందిన వివేకానంద విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. మెదక్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ పరిజ్ఞానంకు సంబంధించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారు. పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఆర్. విష్ణు సాగర్, 9వ తరగతి విద్యార్థి బి. సిరివదన, 8వ తరగతి విద్యార్థిని దోమకొండ సారిక లు పోటీలలో చక్కని ప్రతిభ కనబర్చి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు డిసెంబర్ నెలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో మెదక్ జిల్లా తరపున పాల్గొననున్నారని వివేకానంద విద్యాలయం ప్రధానోపాధ్యాయులు ఎ. రామ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభపై పాఠశాల గైడ్ టీచర్ రాంప్రసాద్‌తో పాటు పలువురు అభినందించారు.

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

**టేక్మాల్,నవంబరు 28, ప్రభాతవార్త:** ఉదయం తొమ్మిది దాటిన తీయని పాఠశాలలు అధికారుల అలసత్వం ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం బూడిదల పోసిన పన్నీరుల మారింది. టేక్మాల్ మండల పరిధిలోని చెరువు ముందరి తండా, కమ్మరికత్త పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనడంలో సందేహం లేదనే చెప్పాలి. గురువారం కమ్మరికత్త ప్రాథమిక పాఠశాలలో ఉదయం 9 గంటల 10 నిమిషాలకు గాను ఉపాధ్యాయురాలు హాజరవగా, చెరువుముందరి తండాలో ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులున్నా ఒక్కరు కూడ హాజరు కాలేదు. ఉపాధ్యాయుల కోసం విద్యార్థులు పాఠశాల ముందు ఎదురు చూశారు. 9.27 నిమిషాలకు హజరై తమ విధుల పట్ల నిర్లక్ష్యం చూపుతూ ఒకే బైక్‌పై ఇద్దరు ఉపాధ్యాయులు దర్శనమిచ్చారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించిన చందంగా ఉపాధ్యాయుల తీరు నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే వేటు తప్పదని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్న మా వైఖరి ఇంతే అంటూ సమయపాలన పాటించకుండా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులు టేక్మాల్ మండలంలో ఎంతమంది ఉన్నారో మరీ..! ఈ నిర్లక్ష్య వైఖరిపై చర్యలు ఏ పాటివో చూడాలి మరీ..!



తండలో ఉపాధ్యాయులకోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు

మండల విద్యాధికారి వివరణ: పై విషయమై టేక్మాల్ మండల విద్యాధికారి సుజాతను ఫోన్లో ప్రభాతవార్త వివరణ కొరగా హ నేను కనుక్కుంటా అని అన్నారు. తిరిగిఫోన్ చేసిమళ్లీ ఓ సారి ఇది రిపిట్ కావొద్దని ఉపాధ్యాయులను మందిలించినట్లు విద్యాధికారి సుజాత వివరణ ఇచ్చారు.


## నిర్లక్ష్య వైఖరితో అంగన్‌వాడి కేంద్రాలు



టేక్మాల్‌లో తెరుచౌని కమ్మరికత్త అంగన్‌వాడి కేంద్రం

**టేక్మాల్,నవంబరు 28, ప్రభాతవార్త:** కోట్లాది రుపాయల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లులు, పిల్లల సమాగ్రాభివృద్ధి కోసం నిర్దేశించిన సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐ.సి.డి.యస్) ఆధ్వర్యంలో అంగన్‌వాడి కేంద్రాలను నడుపుతోంది. చిన్న పిల్లలకు చదువుపై మక్కువ పెంచేందుకు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు గాను మెనో ప్రకారం పాలు, గుడ్డు, బాలమృతంతో పాటు పౌష్టికాహరాన్ని అందించాలని ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాలల్లో పని చేస్తున్న సిబ్బందికి ఆదేశాలు అందజేసింది. గురువారం ఉదయం10 దాటిన టేక్మాల్ మండల పరిధిలోని చెరువుముందరి తండ, కమ్మరికత్త అంగన్‌వాడి కేంద్రాలు తెరుచుకొలేదు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఆ పిల్లలకు శాపంగా మారిందని అంటున్నారు. మారు మూల ప్రాంతాల సంబంధీత అధికారుల పర్యవేక్షణ కరువై ప్రభుత్వం లక్ష్యం నేరవేరడం లేదని అంటున్నారు. టేక్మాల్ మండలంలో అంగన్‌వాడి సరుకులన్ని అంగడి సరుకులుగా మారి పోతున్నాయని అనేక ఆరోపణలున్నాయి. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైన ఉంది.

## బిజెపి బూత్ అధ్యక్షురాలిగా ర్యాకం రేణుక



నియామక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్‌టౌన్,నవంబరు28,ప్రభాతవార్త :** పట్టణంలోని 12వ బూత్ బిజెపి అధ్యక్షురాలిగా ర్యాకం రేణుక ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి శక్తి కేంద్ర ఎన్నికల ఇంచార్జ్ ,పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబులు ప్రకటించారు.గురువారం రోజున పట్టణంలోని 12వ బూత్‌లో బూత్ అధ్యక్ష ఎన్నికకోసం బూత్ కమిటీ సమావేశాన్ని పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎన్నికల అధికారి,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి శక్తి కేంద్ర ఎన్నికల ఇంచార్జ్ ,పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబులు హాజరయ్యారు.ఈ సందర్బంగా బూత్ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా రేణుక,ప్రధాన కార్యదర్శిగా సాయికృష్ణ,గుండెల్లి వెంకటేష్,కమిటీ సభ్యులుగా అనుపోజు వెంకటేశం,సరిత ,చందనలను ఎన్నుకున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు లక్ష్మణ్, చిట్టిగోపాల్‌రెడ్డి,విజయలక్ష్మీ,సంతోష్,శ్రీనివాస్‌రెడ్డి,ఎల్లయ్య,జయ,సరస్వతి,దేవదాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ సింగ్

**శివ్వంపేట, నవంబరు 28 ( ప్రభాత వార్త ) :**హాస్టల్లో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ సింగ్ అన్నారు. గురువారం మండలంలోని దొంతి బాలుర హాస్టల్, గోమారం బిసి బాలుర హాస్టల్,శివ్వంపేట ఎస్టిబాలుర హాస్టల్, గూడూరు కస్తూర్బా గాంధీ బాలికల హాస్టలను ఆకస్మిత తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ విద్యార్థులను భోజనం అందిస్తున్నారా ఎలా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల నిర్లక్షయం వహిస్తే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, ఎంఈఓ బుచ్చానాయక్, వార్డెన్లు యాదగిరి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

రామాయంపేట ఎంఈవో శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 28, ప్రభాతవార్త ః**పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని రామాయంపేట మండల విద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. గురువారం నాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మిడ్‌డే మీల్స్‌ను 12 గంటలకు ఉపాధ్యాయులు స్వీకరించిన తర్వాత 12.30 గంటలకు విద్యార్థులకు అందించాలని సూచించారు. అంతే కాకుండా మధ్యాహ్న బోజనము తయారు చేయు వంట సిబ్బంది పాటించవలసిన పలు సూచనలను తెలియజేశారు. ముఖ్యంగా తుట్టలు పట్టి బియ్యాన్ని వాడరాదని, పుచ్చు పట్టి కూరగాయలను, మురికిపోయిన ఆకుకూరలను ఎట్టి పరిస్థితుల్లోను వంటకు వాడరాదన్నారు. కూరగాయలను కచ్చితంగా ఉప్పు నీటితో కడగాలని చెప్పారు. కుళ్లిన కోడిగ్రుడ్లను ఎట్టిపరిస్థితులలో కూడా పిల్లలకు పెట్టవద్దన్నారు. ఏ రోజుకారోజు ఎండిఎం డ్యూటీలో ఉన్న సదరు ఉపాధ్యాయులు అరగంట ముందు ఆ వండిన వంటను తిని, ఎలా ఉందో టేస్ట్ రిజిస్టర్లో రాయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తపై మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అవగాహన

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 28, ప్రభాతవార్త ః** తడిపొడి చెత్త సేకరణపై రామాయంపేట మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి మున్సిపల్ శాఖ జాయింట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్, మున్సిపల్ సిడీఓ హేమలతలు గురువారం నాడు అవగాహన కల్పించారు. పట్టణంలోని డంపుయార్డును సందర్శించిన వారు అక్కడి పరిసరాలను పరిశీలించారు. డంపు యార్డు వద్ద సిగ్రిగేషన్ వర్మీ కంపోస్టు, పట్టణంలో నిత్యం సేకరించే తడి పొడి చెత్తపై మున్సిపల్ సానిటేషన్ కార్మికులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా చెత్త సేకరించే విధానం, తడి పొడి చెత్తను విడదీసే పద్దతులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దేవేందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సానిటేషన్ సెక్షన్ ఇంచార్చి సైదయ్య, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ పోచమ్మల శంకర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది, సానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించిన డిఎల్‌పిఓ



మధ్యాహ్నభోజనాన్ని పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ

**పాపన్నపేట, నవంబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలను గురువారం డిఎల్‌పిఓ సురేష్‌బాబు పరిశీలించారు. పాఠశాలల పరిసరాలను, విద్యార్థుల తరగతి గదులు, వంటశాలలను డిఎల్‌పిఓ పరిశీలించారు. విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్నం భోజనంను పరిశీలించారు. భోజనం అందిస్తున్న తీరుపై డిఎల్‌పిఓ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటలు వండే సిబ్బంది విధిగా గౌసులు, మాస్కులు ధరించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యాదయ్యకు సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నయీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## పాఠశాలలను పరిశీలించిన డీఈఓ వెంకటేశ్వర్లు



పాఠశాలను పరిశీలిస్తున్న డిఈఓ వెంకటేశ్వర్లు

**సిర్గాపూర్, నవంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని నల్లవాగు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, టిటిడబ్ల్యుఆర్ఎస్ గురుకుల పాఠశాలలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఫుడ్ సేఫ్టీ కమిటీ బాధ్యులతో కలసి గురువారం పరిశీలించారు. పాఠశాలల పరిసరాలను, వాష్‌రూమ్‌లను, డార్మిటరీస్, కూరగాయల నిలువలను, బియ్యం నిలువలను క్షుణంగా పరిశీలించారు. మెనూ ప్రకారం, శుచీశుభ్రతతో విద్యార్థులకు భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని బాధ్యులను ఆదేశించారు. బియ్యం నిల్వలు గోడలకు తగిలి ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నేలపై ఏదేని ఎత్తుగా వేసి గాని, నేలపై తాడిపత్రి వేసి గాని దానిపై నిల్వ ఉంచాలని, ఫలితంగా బియ్యంకు తేమ తగలకుండా ఉంటుందని గుర్తుచేశారు. తేమ తగలక పోవడంతో తెల్లపురుగులు, లక్క పురుగుల, ఫంగస్‌ల నుంచి బియ్యంను కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫుడ్ కమిటీ సభ్యులు తహసీల్దార్ ఉమాశంకర్, ఎంపిడిఓ మల్సూర్ నాయక్, ఎంఈఓ నాగారం శ్రీనివాస్, పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, సిఆర్‌పిలు శైలజ, సంతోషి, శివకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవం

**పాపన్నపేట, నవంబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలో నిత్యం భక్తులచే పూజలు అందుకుంటున్న సాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య భక్తులు హారతి, పుణ్యవచనం, గణపతిపూజ, క్షీరాభిషేకం, సత్యనారాయణస్వామి వ్రతం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయిబాబాకు పట్టు వస్త్రాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. సాయంకాలం సంధ్యాహారతి అనంతరం బాబా ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్ఠించుకుని గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాములు, నిటలాక్షప్ప, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

**నిజాంపేట్, నవంబరు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపులే తెలంగణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను తహసీల్దార్ నాగజ్యోతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, వంట, తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సేవలపై విద్యార్థులను తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఆర్ఐ జాన్సన్, ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం

**కీసర, నవంబరు 28, ప్రభాతవార్త:** ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మాలల మహా పాదయాత్ర అక్టోబరు 25న భద్రాచలంలో ప్రారంభమై మేడ్చల్ జిల్లాలో గురువారం కీసర మండలానికి చేరుకోవడంతో మాలమహానాడు జిల్లా కన్వీనర్ గుజ్జుల పరశురాం ఆధ్వర్యంలో మండలంలోని మాల మహనాడు నాయకులు స్వాగతం పలికారు.కీసర మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల మహనాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అశాస్త్రీయమైన రాజ్యాంగ విరుద్ధమైన వర్గీకరణ అంశాన్ని తీసుకురావద్దన్నారు. స్వార్థపూరితమైన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలమాదిగల మధ్య వైషమ్యాన్ని తీసుకురావద్దని జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్‌రావు, యాద్గార్‌పల్లి మాజీ సర్పంచ్ అక్కపల్లి అర్జున్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణుగోపాల్, మహనాడు ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, మండల అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి బత్తుల అంజి, నాయకులు బాలక్రిష్ణ, గోరంటి క్రిష్ణ, బ్యాగరి సాయిలు,గోరంటి చంద్రయ్య, గోరంటి చింటూ,రాజేంద్రప్రసాద్,నాగరాజు, సాయిబాబా, వెంకటేశ్వ ర్‌రావు, దయార మధు,బాలస్వామి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అక్రమాలపై ఫిర్యాదు

**కీసర, నవంబరు 28, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలకు సంబంధించిన ఆరోపణలను తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి.సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్‌గౌడ్ మున్సిపల్ కమీషనర్ నాగమణి, టౌన్ ప్లానింగ్ విభాగం టిపిఓ అసిస్టెంట్లపై అగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, సిడిఎంఎ, విజిలెన్స్, ఎసిబి, ఎస్ఓటి వంటి శాఖలకు గురువారం ఫిర్యాదు చేశారు. యుఎల్‌సి, ఆర్ఆర్ యాక్ట్ కింద ఉన్న భూముల్లో భవన నిర్మాణాలకు నిబంధనలను అతిక్రమించి అనుమతులు మంజూరు చేస్తున్నారని ప్రభుత్వ స్థలాలకు ఆనుకుని ఉన్న సర్వే నంబర్లు మార్చి అక్రమంగా భవననిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. భవననిర్మాణ అనుమతుల పేరుతో కోట్లు దండుకుంటున్నారని ఆరోపణలో దుర్గా ప్రసాద్‌గౌడ్ పేర్కొన్నారు.

## డిఎస్పి కార్యాలయాన్ని సందర్శించిన ఐజి

**వికారాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** మల్టీ జోన్-2 ఐజీ వి.సత్యనారాయణ వికారాబాద్ డిఎస్పి కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి డిఎస్పి కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. పెండింగ్ కేసులకు సంబంధించి పూర్వపరాలను ఆరా తీశారు. ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి కేసుల పరిష్కారంలో సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. ప్రజల శాంతి భద్రతల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఉత్తమ ప్రతిభతో జిల్లాకు మంచి పేరు తేవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డిఈవో శ్రీనివాస్‌రెడ్డి

**సిద్ధిపేట రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త:** చెకుముకి సైన్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లాస్థాయిలో ప్రథమస్థానం పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచిపేరు తేవాలని డిఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో గురువారం లయన్స్ భవనంలో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెకుముకి ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రాలను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు మొలుగు బాలరాజు, డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొ॥ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, అయోధ్యరెడ్డి, అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ భాస్కర్, జెవివి ప్రతినిధుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఈవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా మారి పరిశోధనల ద్వారా సమాజానికి ఉపయోగ పడే ఆవిష్కరణలు చేయాలన్నారు. విఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు.

**విజేతలు వీరే...**

తెలుగు మీడియంలో చేర్యాల మండలం ఆకునూర్ ప్రథమస్థానం, దౌల్తాబాద్ బాలురు ద్వితీయస్థానం పొందారు. గవర్నమెంటు ఇంగ్లీష్ మీడియం విభాగంలో ఇందిరానగర్ సిద్ధిపేట ఉన్నత పాఠశాల ప్రథమస్థానం, నంగునూర్ మండలం నర్మెట ఉన్నతపాఠశాల ద్వితీయస్థానంలో నిలిచింది. గురుకుల విభాగంలో ఇర్కోడు ప్రథమ స్థానం, చేర్యాల మండలం ముత్యాల ద్వితీయ స్థానంలో, ప్రైవేటు ఇంగ్లీష్‌మీడియంలో శ్రీవాణి స్కూల్ భారత్‌నగర్ ప్రథమస్థానం, నారాయణరావుపేట ద్వితీయస్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామస్వామి, జెవివి ఎంఈవోప్రభుదాస్,ప్రధానకార్యదర్శి కనకరాజు, ప్రతినిధులు సదత్‌అలీ,రాజమౌళి, రామ చంద్రన్, బాలకిషన్,రామచంద్రం,ఎండి.అజీజ్, ప్రశాంత్, మహేందర్,రాజేందర్,ప్రవీణ్,తిరుపతి రెడ్డి, సిద్ధు,ఉపాధ్యాయసంఘ నాయకులు పాల్గొన్నారు.

## మాలమహానాడు గ్రామ అధ్యక్షులుగా కొప్పుల పోచయ్య

**కొల్చారం, నవంబరు 28 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని నాయిని జలాల్‌పూర్ గ్రామంలో గురువారం మాల మహానాడు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని యేసు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షులుగా కొప్పుల పోచయ్య, ఉపాధ్యక్షులుగా కొప్పుల విఠల్, సెక్రెటరీగా కొప్పుల యాదగిరి, జనరల్ సెక్రెటరీగా డి. కరుణాకర్, కె. శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా బైండ్ల రాజు, కోశాధికారిగా డి. రవి, కొప్పుల నవీన్, డి. జాను, సభ్యులు కె. ప్రభుదాస్, డి, శంకరయ్య, డి. సురేష్, కొప్పుల యేసు రాజు, కె. దుర్గయ్య, ప్రసాద్, కొప్పుల శేఖర్, బైండ్ల ప్రశాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



ఉచిత వైద్యశిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

**నర్సాపూర్ నవంబరు 28. ప్రభాతవార్త:** నర్సాపూర్ సమీపంలోని విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ వైఫర్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, సెంటీనీయల్ వైద్యశాల, బివిఆర్ఐటి కళాశాల, అమోర్ వైద్యశాల హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్లు, డాక్టర్ అచ్యుత్, డాక్టర్ యశస్వి, డాక్టర్ హరీష్ కుమార్‌లు పాల్గొని గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ మేరకు ఈ ఉచిత వైద్య శిబిరంకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

## స్వామివారికి ప్రత్యేక పూజలు

**కొమురవెల్లి, నవంబరు 28, ప్రభాతవార్త:** వేములవాడ కార్యనిర్వాహణాధికారి వినోద్‌రెడ్డి గురువారం మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వినోద్‌రెడ్డికి ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రములు, స్వామివారి ప్రసాదం అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు సురేందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజ్యం, అర్చకులు తదితరులు ఉన్నారు.

## నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన



కెజిబివి పాఠశాల ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేస్తున్న ఉపాధ్యాయులు

**అల్లాదుర్గం, నవంబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ, అర్బన్ రెసిడెన్షియల్‌లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి స్రవంతి మాట్లాడుతూ తమ సమస్యల సాధన కొరకు ఉపాధ్యాయులంతా ఏకమై నిరసనలు వ్యక్తం చేస్తూ సమస్యలను సాధించుకోవాలని సూచించారు. ప్రభుత్వం తమ నిరసనలకు స్పందించడం లేదని విచారం వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఆందోళలను తీవ్ర తరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ స్రవంతి, ఉపాధ్యాయులు సునీత, ప్రతిభ, వాణి, అమృత, ఫరీదా బేగం, స్వరూప, ప్రశాంతి, షాహిన్‌బేగం, నాగలక్ష్మి, నాగమణి, భాగ్యరేఖ, సౌమ్య, సరళ కుమారి, స్వాతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే రైతుబంధు డబ్బులు జమ

## -ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లులో విలేకరుల సమూవేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, నవంబరు 28, ప్రభాతవార్త:** ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా రైతు బంధు పథకాన్ని అమలు చేయబోతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పథకం రూపకల్పన తుది దశకు చేరుకుందని, త్వరలోనే రైతు భరోసా పథకం క్రింద ఎకరానికి రూ.7500 చొప్పున డబ్బులు రైతుల ఖాతాలో జమ అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతు బంధు డబ్బులు గుట్టలు, రోడ్లు, కొండలకు కూడా డబ్బులు జమ చేశారని, అలాంటి తప్పులు జరగకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిధుల దుర్వినియోగం కాకుండా పక్కా పారదర్శకంగా పథకంను అమలు చేసేందుకు పగడ్బంధీ కసరత్తు చేపట్టిందని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డేన్స్‌లో గురువారం టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా, సూదిని రాంరెడ్డి, డీసీసీ కార్యదర్శి గూడూరి శ్రీనివాస్‌రెడ్డి, బిచ్యనాయక్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు రైతు పక్షపాతిగా ఆదర్శవంతమైన పాలన సాగిస్తుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా 18వేల కోట్ల నిధులతో ఏకకాలంలో రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేసి ఘనమైన చరిత్ర సృష్టించిందని కొనియాడారు.

**1000 స్ప్రింక్లర్లు మంజూరు...**

ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు 1000 స్ప్రింక్లర్లు మంజూరయ్యాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. రూ. 7500 చెల్లించి సబ్సీడీపై స్ప్రింక్లర్లు పొందవచ్చని ఆయన వివరించారు. స్ప్రింక్లర్ల వినియోగంతో నీటిని దుర్వినియోగం చేసుకోకుండా పొదుపుగా వాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షుడు తెలగమళ్ళ జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, హన్మనాయక్, ఎంఏ ఖలీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, వస్పుల శ్రీకాంత్, మెకానిక్‌బాబా, చేగూరి వెంకటేశ్, అలీమ్, కృష్ణానాయక్, వాటర్‌బాబా, గాజుల సురేష్, అప్పం శ్రీను, ఫరీద్, నహీం, రహీమ్, శేఖర్‌గౌడ్, విజయ్, యాదయ్య, మల్లేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్



భద్రకాళి సమేత వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల

**కొల్చారం, నవంబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని భద్రకాళి సమేత వీరభద్ర దేవాలయంలో గురువారం మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి మహేష్ కుమార్ వేద మంత్రోచ్ఛరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్ గుప్తను కొల్చారం గ్రామస్థులు జూలకంటి సంగమేశ్వర్ (కండక్టర్), కరెంటు రాజా గౌడ్, ఎండుగుల కృష్ణలతో పాటు కొల్చారం ఆర్య వైశ్య సంఘ సభ్యులు చంద్రపాల్ గుప్తను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్ గుప్త మాట్లాడుతూ కొల్చారం గ్రామంలోని భద్రకాళి సమేత వీరభద్ర ఆలయానికి తన వంతు సహాయంగా లక్ష రూపాయలను అందజేస్తానని అన్నారు. స్వామివారి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాగల్ల వీరయ్య, జూలకంటి సంగమేశ్వర్, ముత్యం ప్రవీణ్ కుమార్, ముత్యం శ్రీనివాస్, ర్యాగల్ల ఆనంద్, జూలకంటి సంగమేశ్వర్, మహేష్ పంతులు, బొజ్జ వెంకటరమణ, ముత్యం రఘు, ఆరుగొండ అశోక్, ర్యాగల్ల ప్రేమ్, ర్యాగల్ల శ్రీనివాస్, కరెంటు రాజా గౌడ్, ఎండుగుల కృష్ణ, కమ్మరి దశరథ్, ర్యాగల్ల రితిన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా జ్ఞానేశ్వర్ మహారాజ్ పుణ్యతిథి

**నాగల్‌గిద్ద, నవంబరు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో గురువారం సంత్ శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్ పుణ్యతిథిని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పుణ్యతిథిని పురస్కరించుకుని వారికి భజన మండలి ఆధ్వర్యంలో భజనలతో పాటు కీర్తన కార్యక్రమం నిర్వహించారు. జ్ఞానేశ్వర్ మహారాజ్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించిన మాజీ ఎమ్మెల్యే

**సిర్గాపూర్, నవంబరు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గౌడ్గామ్ గ్రామానికి చెందిన పీరప్ప అనారోగ్యానికి గురి అయినట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బాధితుడు పీరప్ప మెరుగైన వైద్యచికిత్స అందుకునేందుకు 3వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం అందచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, మాజీ సర్పంచ్ రాజు, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, బిసి సంఘం తాలుకా యువత అధ్యక్షులు దత్తు కురుమ, నాయకులు బసవరాజ్, రామచందర్‌లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయంచేసి ఆదుకోండి

**సిర్గాపూర్, నవంబరు 28, ప్రభతవార్త:** నిరుపేద కుటుంబంపై విధి వక్రచూపు చూస్తోంది. మూడుపూటలా మూడువేళ్లు నోట్లో వేసుకునే స్థితిలో లేని ఆ కుటుంబంపై విధి చిన్నచూపు చూసింది. మండలానికి చెందిన శ్రీలత, మల్లికార్జున్ దంపతుల కుమారుడు ఆద్విత బోయిని ఇటీవల బ్లడ్‌క్యాన్సర్ వ్యాధికి గురికావడంతో గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో అతికష్టం మీద చేర్పించి చికిత్స అందిస్తున్నారు. చిన్నారికి బ్లడ్ క్యాన్సర్ అని వైద్యులు తెలుపడంతో బాలుడికి వైద్యం అందించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో, చికిత్స చేయించకుండా ఉండిపోలేక ఆ కుటుంబం పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. వైద్యం నిమిత్తం 30 లక్షల వరకు ఖర్చవుతుందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయని, వైద్యం అందించేందుకు క్లౌడ్ ఫండింగ్‌కు దాతలు తమవంతు సహకరించాలని వినతి చేశారు. దాతలు బోయిని మల్లికార్జున్ ఫోన్‌పే 9866268542కు ఆర్థిక సహాయం అందించాలని బాలుడి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. జిల్లా దాతలు తమ వంతు ఆర్థిక సహాయం చేస్తారని ఆశిద్దాం.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందచేత

**కొల్చారం, నవంబరు 28, ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన పుల్లబోయిన కమలమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.33 వేల చెక్కును గురువారం అదే గ్రామానికి చెందిన పుల్లబోయిన దుర్గేష్ అందజేశారు. ఈ సందర్భంగా పుల్లబోయిన దుర్గేష్ మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన పుల్లబోయిన కమలమ్మకు సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కావడం జరిగిందని, చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలకు స్టేషనరీ వస్తువుల పంపిణీ

**వెల్దుర్తి, నవంబరు 28, ప్రభాతవార్త:** జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని స్టేషన్ మాసాయిపేట ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేషన్ మాసాయపేట మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు, స్టేషనరీ వస్తువులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ కుచిపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ అందచేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరుపున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధులు కుచిపూడి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, మాజీ ఎంపిటిసి స్టేషన్ శ్రీనివాస్, రక్ష ఏఎస్‌వో చరణ్ కుమార్, సిబ్బంది శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ వీణ, వాలంటీర్ పోచాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**వికారాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో శనివారం లయన్స్‌క్లబ్, వికారాబాద్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వికారాబాద్ క్లబ్ అధ్యక్షులు జి.నర్సిములు తెలిపారు. ఈ విషయమై గురువారం వికారాబాద్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ పరిధిలో మహావీర్ మెడికల్ కళాశాల, శ్రీ సాయి డెంటల్ కళాశాల వైద్యుల సౌజన్యంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. వికారాబాద్ ప్రాంతంలో గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలు ఎక్కువగా ఉన్నందున, వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, వారి ఫోన్‌కు హెల్త్ ప్రొఫైల్ పంపేవిధంగా ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు. నిరుపేద, మధ్యతరగతి వారు ఈ వైద్య శిబిరంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. హెల్త్ కమీషనర్ ఆర్.వి.కర్ణన్, మున్సిపల్ చైర్మన్ చిగుళ్ళపల్లి మంజుల హాజరుకానున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో వికారాబాద్ క్లబ్ ప్రతినిధులు గోవర్ధన్‌రెడ్డి, జైదుపల్లి నర్సింహారెడ్డి, లంక సుదర్శన్‌రెడ్డి, అనంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేయాలి

**వికారాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** బాల్య వివాహాల నిర్మూళనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొత్తగడి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సాయిలత అన్నారు. బుధవారం సాయంత్రం సాధన ఎన్జీఓ బృంధం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సాయిలత మాట్లాడుతూ, చుట్టుపక్క మైనర్ బాలికల పెళ్ళిళ్లు జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని ఆమె తెలిపారు. సాధన ఎన్జీఓ మండల అధ్యక్షులు బేగరి నర్సిములు మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేస్తే కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేయడంతో పాటు, పురోహితుడు, బాజా బజంత్రీల వాయిద్యకారులు, సామాగ్రి సమకూర్చిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని మైనర్ బాలికల పెళ్ళి చేయాలనుకునే తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియజేయాలని అన్నారు. బాల్య వివాహాలు జరుపడం వల్ల బాలికల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, దీంతో ఆత్మహత్యలకు దారి తీస్తాయని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వెంకటేశం, సాదన ఎన్జీఓ కౌన్సిలర్ సంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేలో తప్పులు జరగకుండా చూడాలి

**నవాబుపేట నవంబరు 28, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం ఆయన మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహిస్తున్న డేటా ఎంట్రీ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో నమోదైనా ప్రతి అంశం కంప్యూటరీకరణ కావాలని అన్నారు. ఎన్యూమరేటర్లు శ్రమకోర్చి సేకరించిన కుటుంబ వివరాలు భవిష్యత్తు ప్రణాళికలకు ఉపయోగపడే విలువైనా సమాచారమని చెప్పారు. ఈ నేపథ్యంలో సరైనా వివరాలు నమోదు కావాలని తెలిపారు. అనంతరం చిట్టిగిద్ద గ్రామానికి చేరుకుని అక్కడ నిర్వహిస్తున్న సిసి రోడ్డు పనులను, అమ్మా ఆదర్శ పాఠశాల పనులనలు, ప్రాంణలో అంగన్‌వాడి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న బియ్యాన్ని, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. అదనపు కలెక్టర్‌తో పాటు ఎంపిడివో అనురాధ, ఇంచార్జీ విద్యాధికారి అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.